# VACCINATION DRIVE

# Department of Physics

# 2021-2022

# Date: 02-07-2021

# Dept. of Physics
# Sri Y.N.College (A)
# Narsapur

# వైఎన్‌ఎంలో కోవాగ్జిన్ టీకా




కార్యక్రమంలో పాల్గొన్న దాక్టర్ చినిమిల్లి

నరసాపురం - ప్రభాతవార్త :

స్థానిక వైఎన్ కళాశాలలో నరసాపురం లయిన్స్‌క్లబ్, వైఎన్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన టీకా కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చినిమిల్లి సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కరోనా నివారణకు టీకా ఎంతో అవసరమని 300 మందికి కళాశాలలో టీకా వేయడం ఎంతో ఆనందంగా వుందన్నారు. విపత్కర పరిస్థితిలో టీకాకు కళాశాల ముందుకు రావడం పట్ల అభినందించారు. విజయవాడకు చెందిన రమేష్ హాస్పటల్స్ సౌజన్యంతో టీకా కార్యక్రమం పూర్తిచేసారు. లయిన్స్‌క్లబ్ గవర్నర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందే రామసతీష్, ఎపి అప్పారావు, ఆర్. పార్థసారథి, సిహెచ్ శ్రీనివాస్, ఎం. కళ్యాణ రామకృష్ణ, గంధం రామకృష్ణ, ఆర్.వి. సుబ్బారావు, బి. వెంకటరత్నం, బి.ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Fri, 02 July 2021
https://epaper.vaartha.com/c/61555226

# కోవిడ్ వ్యాక్సిన్‌పై అపోహలు వద్దు

## - డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు -




స్టేట్‌టైమ్స్–నర్సాపురం, జూలై 2 :కోవిడ్ జాగ్రత్తలు పాటించి ప్రతి ఒక్కరూ కరోనా వైరస్ కు దూరంగా ఉండాలని వైఎన్ కళాశాల కార్యదర్శి, లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు అన్నారు. నర్సాపురం వైఎన్ కళాశాలలో ఆ కళాశాల, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన రమేష్ ఆసుపత్రి సహకారంతో కోవాగ్జిన్ వ్యాక్సినేషన్ ప్రక్రియను డాక్టర్ సిఎస్ఎన్ ప్రారంభించి మాట్లాడారు. వ్యాక్సిన్ వేసుకోవడం వలన ఇబ్బందులు కలుగుతాయని సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను ప్రజలెవరూ నమ్మవద్దన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కరోనా వైరస్ వల్ల ఏ ఒక్కరికి కూడా హాని కలగకూడదని లక్ష్యంతో ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ వేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కళాశాల సహాయ కార్యదర్శి డాక్టర్ అందే రామ సతీష్, ప్రిన్సిపాల్స్ ఏపివి అప్పారావు, ముత్యాల కల్యాణ రామకృష్ణ, అందే రామకృష్ణ, పిజి ఇంఛార్జి డైరెక్టర్ పార్థసారథి, హెచ్ఆర్డి డైరెక్టర్ చినమిల్లి శ్రీనివాస్, ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ గంధం శ్రీరామకృష్ణ, ఆర్వీ సుబ్బారావు, బి వెంకటరత్నం, బిఎన్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# సుమారు 300 మంది కోవిడ్ టీకా వేయించుకున్నారు



నరసాపురం (నేటి సత్తా విలేఖరి) పట్టణంలోని శ్రీ వైఎన్ కళాశాల మరియు నరసాపురం లయన్స్ క్లబ్ వారు సంయుక్తంగా నిర్వహించిన కోవిడ్ టీకా కార్యక్రమం స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల నందు జరిగింది ఈ కార్యక్రమానికి విజయవాడకు చెందిన రమేష్ హాస్పటల్ వారి సౌజన్యంతో లైన్స్ క్లబ్ గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది కోవిడ్ టీకా వేయించుకున్నారని వైఎన్ కళాశాల కరస్పాండెంట్ సెక్రెటరీ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు తెలిపారు ఇటువంటి మహత్తర మైన కార్యక్రమం మన కళాశాలలో జరగటం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ అంతే రామ సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పీ.వి. అప్పారావు, పిజి ఇన్చార్జి డైరెక్టర్ ఆర్. పార్థసారథి, హెచ్ ఆర్ డి సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ కళ్యాణ రామకృష్ణారావు, ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ అందే రామకృష్ణ, ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, భీమడోలు ప్రసాద్ మరియు కళాశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



3-7-2021

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 300 మందికి కో వ్యాక్సిన్




నర్సాపురం, **సాయిగోదావరి న్యూస్ :** వై ఎం కళాశాల, లైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కో వేక్షినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవాడ రమేష్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించారు. లైన్స్ క్లబ్ గవర్నర్ వై ఎం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినిమిల్లి సత్యనారాయణ ఈ మెగా వేక్షినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చినిమిల్లి మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలు ఇక్కడ జరగడం మంచి పరిణామం అన్నారు. సుమారు 300 మందికి వ్యాక్సిన్లు వేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని చినిమిల్లి కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ రామ సతీష్,ప్రిన్సిపాల్ డా.ఏ పి వి అప్పారావు, పి జి డైరెక్టర్ డా. ఎన్ చింతారావు,వివిధ విభాగాధిపతులు సి హెచ్ శ్రీనివాస్,ఎం కళ్యాణ రామకృష్ణా రావు,అందే రామకృష్ణ, డా.గంధం రామకృష్ణ, ఆర్‌వి సుబ్బారావు,డి. వెంకటరత్నంలు పాల్గొన్నారు.